
తెలుగు డిజిటల్ పత్రిక
T MEDIA
# వేద
(టీ మీడియా అనుబంధం)
2026 జూలై 21 | మంగళవారం
అక్షరం ఆయుధం, వార్తే మాధ్యం
నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం

## పరీక్షల్లో అత్యధిక మార్కులు - అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబాటు

10వ తరగతి పబ్లిక్ పరీక్షలో విద్యార్థులు భారీ సంఖ్యలో అత్యధిక మార్కులు సాధిస్తున్నారు. ఉత్తీర్ణులైన వారిలో గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు అత్యుత్తమ స్కోర్లు సాధించారు. ముఖ్యంగా **CBSE** బోర్డుతో పోలిస్తే **AP SSC** బోర్డు పరిధిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల నిష్పత్తి మూడు రెట్లు ఎక్కువగా ఉంది. మార్చిలో జరిగిన పబ్లిక్ పరీక్షల గణాంకాల ప్రకారం **AP SSC** బోర్డు పరిధిలోని విద్యార్థులలో 7.92% మంది 95% (570 మార్కులు) కంటే ఎక్కువ స్కోర్ చేసినా, **CBSE**లో కేవలం 2.39% మంది మాత్రమే అలా సాధించారు.

అదేవిధంగా **CBSE**లో 9.57% మందితో పోలిస్తే, **AP SSC** విద్యార్థులలో 20.68% మంది 90% (540 మార్కులు) కంటే ఎక్కువ స్కోర్ చేశారు.

- **AP SSC** 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు మొత్తం 6,18,131 మంది విద్యార్థులు హాజరుకాగా, వారిలో 5,26,954 (85.2%) మంది ఉత్తీర్ణులయ్యారు.
- దీనికి భిన్నంగా **CBSE** పరీక్షలకు 24,71,777 మంది విద్యార్థులు హాజరుకాగా 23,16,008 మంది ఉత్తీర్ణులయ్యారు.




**పరీక్ష ఫలితాల తులన (2026)**

| మార్కుల శాతం | AP SSC | CBSE |
|---|---|---|
| 95% కంటే ఎక్కువ | 7.92% (570+) | 2.39% (570+) |
| 90% కంటే ఎక్కువ | 20.68% (540+) | 9.57% (540+) |
| మొత్తం హాజరు | 6,18,131 | 24,71,777 |
| ఉత్తీర్ణులు | 5,26,954 (85.25%) | 23,16,008 |

## ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ పిలుస్తోంది!
## - అగ్నివీర్ వాయు పోస్టుల భర్తీ!

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ 'అగ్నిపథ్' పథకంలో భాగంగా అగ్నివీర్‌వాయు పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఇంటర్మీడియట్, ఒకేషనల్, డిప్లొమా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు, రాత పరీక్ష, ఫిజికల్, మెడికల్ టెస్టుల ద్వారా ఎంపిక చేస్తారు.



**అర్హతలు**
- ఇంటర్మీడియట్ (10+2) సైన్స్ / నాన్ సైన్స్
- ఒకేషనల్ కోర్సులు, డిప్లొమా

**ఎంపిక విధానం**
- రాత పరీక్ష
- ఫిజికల్ టెస్ట్
- మెడికల్ టెస్ట్

**శిక్షణ కాలం**
- నాలుగు సంవత్సరాలు

**ప్రయోజనాలు**
- అందరికి సర్టిఫికెట్
- ఆర్థిక ప్రోత్సాహకాలు
- 25% మందికి శాశ్వత ఉద్యోగం అవకాశ



ఆన్ లైన దరఖాస్తు ప్రారంభం: **20 జూలై 2026**
చివరి తేదీ: **10 ఆగస్టు 2026**

మరిన్ని వివరాల కోసం: **www.indianairforce.nic.in**

## మెడికల్ కాలేజీల ఫీజుల దందా - ఎంబీబీఎస్ విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన

తెలంగాణలో ఎంబీబీఎస్ విద్యార్థుల నుంచి నాలుగున్నర సంవత్సరాలకు మాత్రమే ఫీజులు తీసుకోవాల్సి ఉండగా పలు ప్రైవేటు కాలేజీలు బలవంతంగా ముక్కుపిండి ఐదేళ్ల ఫీజు వసూలు చేస్తున్నాయి.

| అదనంగా వసూలు చేస్తున్న ఫీజులు | |
|---|---|
| బీ-కేటగిరీ విద్యార్థుల | సీ-కేటగిరీ విద్యార్థులు |
| ₹ **6.5** లక్షల వరకు (6 నెలల కోసం అదనంగా) | ₹ **13** లక్షల వరకు (6 నెలల కోసం అదనంగా) |

### నియమాలు ఏమి చెబుతున్నాయి?

- నాలుగున్నర ఏళ్లకే ఫీజు తీసుకోవాలని రెండు నెలల క్రితమే కాళోజీ యూనివర్సిటీ ఆదేశాలు జారీ చేసింది.
- తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ) గతంలోనే కేవలం నాలుగున్నరేళ్లకు మాత్రమే ఐదు విడతల్లో రుసుములు తీసుకోవాలని ఉత్తర్వులు ఇచ్చింది.
- కానీ రాష్ట్రంలోని పలు ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఎవరు చెప్పినా పట్టించుకోమన్న రీతిలో ప్రవర్తిస్తున్నాయి.



### విద్యార్థుల ఆందోళన

ఫీజుల విషయంలో ఎన్నో మంది విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని ఇటీవల జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ)కి ఆన్‌లైన్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఫిర్యాదు చేశారు.